# తెలంగాణ ప్రభుత్వం

## దేవాదాయ ధర్మాదాయ శాఖ,

## వేదపారాయణదారుల మరియు చండీ పారాయణదారుల నియామకానికి

## దరఖాస్తుల ఆహ్వానము

**నోటిఫికేషన్ నెం.F1/2543/14, dt: 30.08.2019.**

దేవాదాయ శాఖ అద్వర్యములో రాష్ట్రంలోని వివిధ దేవాలయాలలో వేదపారాయణకై ఈ క్రింద పేర్కొనబడిన వేదాలలోని ఖాళీలను మూడవ శ్రేణి (గ్రేడ్-3) వేదపారాయణదారుల మరియు చండీ పారాయణదారుల నియామకం కొరకు దరఖాస్తులు కోరడమైనది.

| వేదం | ఋగ్వేదం | యజుర్వేదం | | సామ వేదం | అధర్వణ వేదం | చండీ పారాయణదార్ (గ్రేడ్-2) |
|---|---|---|---|---|---|---|
| | | కృష్ణ | శుక్ల | | | |
| ఖాళీల సంఖ్య | 7 | 7 | 3 | 7 | 2 | 2 |

దరఖాస్తు దారులు పూర్తి చేసిన దరఖాస్తులు, కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంట, తిలక్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500001 కు **తేది: 30-9-2019** లోగా చేరేలా పంపాలి.

**గమనిక:** దరఖాస్తుదారులు పూర్తి వివరముల కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ వెబ్-సైట్ www.endowments.ts.nic.in ను చూడగలరు లేదా ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ మరియు వరంగల్ కార్యాలయాలు లేదా జిల్లాల సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయాలలో సంప్రదించగలరు.

**దరఖాస్తుదారులు ఈ క్రింది అంశాలలో సర్టిఫికెట్స్ కలిగి ఉండాలి.**

1. యజుర్వేదములో మూలం.
2. ఋగ్వేదము మరియు అధర్వణ వేదములలో మూలం లేదా సంహిత.
3. సామవేదములో పదాంతము మరియు ఛాందోగ్యంనందు.

**ఈ దిగువ చూపిన సంస్థల నుండి సర్టిఫికెట్ పొందియుండవలెను.**

- తిరుమల తిరుపతి దేవస్థానం వేదశాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు కమిటీ పరీక్షలోని వేదభాగములోని వేదములో పూర్వభాగం.
- కొత్తా స్వధర్మ స్వరాజ్య సంఘు లేదా కొలా పూర్ణానందం సభ.
- రాష్ట్రంలోని ఏదైనా జిల్లా సభ నుండి నిర్వహించిన వేద పరీక్షలు పట్టాగైకొనడం.
- వేద రక్షణ నిధి ట్రస్ట్ మద్రాస్ స్టేట్ (రిజిష్టర్డు).
- వేద ధర్మశాస్త్ర పరిపాలన సభ (రిజిష్టర్డు) మద్రాస్ స్టేట్, వేదపారాయణం మహన్యాసం.

4. చండీ పారాయణదార్ నియమకానికి శ్రీ విద్యా పారాయణ మరియు ఉపాసక గుర్తింపుపొందిన పీఠం నుండి సర్టిఫికేట్ కలిగి ఉండవలెను.

హిందూ ధర్మానికి నిబద్దతవున్న వ్యక్తులు మాత్రమే దరఖాస్తు చేయవచ్చు.

ప్రతి వేదంలోనున్న ఘనాపాఠీలకు మరియు ఆయా రంగాలలో అనుభవం, అర్హతలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

అభ్యర్థులు నోటిఫికేషన్ తేది నాటికి (18) సంవత్సరాలు వయోపరిమితి పూర్తి అయి (38) సంవత్సరాలు పైబడి ఉండకూడదు. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన స్కూలు దృవీకరణ పత్రములు లేదా సంబంధిత అధికారిచే జారీచేయబడిన స్థానికత దృవీకరణ పత్రములు గత (7) సంవత్సరములవి సమర్పించవలెను.

దరఖాస్తుదారులు పైన పొందుపరచిన సర్టిఫికేట్, వయసు దృవీకరణకు సంభంధించిన సర్టిఫికెట్, (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి పూర్తి చేసిన దరఖాస్తులు, కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంట, తిలక్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం – 500 001 కు **తేది: 30-09-2019** లోగా చేరేలా పంపాలి.

పైన సూచించిన తేది తర్వాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి.

కవరుపై దరఖాస్తుదారుని చిరునామా (ఫోన్ నంబర్ మరియు ఇ-మెయిల్ ఐ.డి. కల్గియున్న పక్షములో అట్టి వివరములను) తప్పని సరిగా పొందుపరచవలెను. ప్రతి పోస్టుకు విడిగా దరఖాస్తు చేసుకోవలేను. అసంపూర్ణ మరియు ఆలస్యమైన దరఖాస్తులు స్వీకరింపబడవు.

పాలనారీత్యా సెలెక్షన్లను వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు దేవాదాయ శాఖకు సర్వ హక్కులు ఉంటాయి. అంతేకాక, పైన సూచించిన ఖాళీలు కార్యనిర్వహణ కారణాల వల్ల ఎంపిక సమయం నాటికి పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.

నియామకం కాబడిన వేదపారాయణదారులు గ్రేడ్-3/చండీ పారాయణదారులు ఆయా దేవస్థానములలో నియామకం అనంతరం ఇతర దేవాలయాలకు ఎటువంటి మార్పులు కోరరాదు.

సం.// వి.అనిల్ కుమార్

కమిషనర్

ఇ. శ్రీనివాస్ రావు 30.08.2019

ఇ. శ్రీనివాస్ రావు

అడిషనల్ కమిషనర్